# అభివృద్ధిని కోరుతున్న జూబ్లీహిల్స్ ప్రజలు..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు బస్తీల అభివృద్ధి కోరుకుంటు న్నారనీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఆయన స్థానికంగా బిజెపి అభ్యర్థిని బలపరుస్తూ ఇంటింటి ప్రచా రాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటేయడం ద్వారా ప్రజల అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం సాధ్యమవు తుందని తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చగల నాయకుడు లంకల దీపక్ రెడ్డి అని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుండగా, అదే విధంగా తెలంగాణలో కూడా బిజెపి గెలిచి ప్రజలకు మంచి పాలన అందించగలదని అన్నారు. బోరబండ డివిజన్‌లోని సైట్-3 పెద్దమ్మ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఉత్సాహం గా స్వాగతం పలకగా, వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజలతో మమే కమై వారి సమస్యలను ఆరా తీశారు. ప్రజలు కమలం పువ్వు గుర్తుపై బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని ఘన విజయం సాధింపజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దాసరి శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,రమేష్, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ చిన్న (దేవ సహాయం) మహిళా నాయకులు శివరంజని, సులోచన, వరలక్ష్మి కూకట్ పల్లి డివిజన్ నాయకులు అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్‌రావు, బోరబండ డివిజన్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# ఓయూలో కొనసాగుతున్న అధ్యాపకుల నిరసనలు

ఏ ఎం న్యూస్ ఓయూ:



ప్రమోషన్స్లో తమకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు గత కొంత కాలంగా వరుస నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(ఔటా) ఆధ్వర్యంలో కామర్స్ అండ్ బిజినెస్ మెనేజ్మెంట్ కాలేజీ వద్ద పలువురు అధ్యాపకులు భోజన విరామం సమయంలో ఆందోళన చేపట్టారు. ఇటీవల యూనివర్సిటీలో నిర్వహించిన సీఏఎస్ ఇంటర్వ్యూల్లో ఎన్నడూ లేని విధంగా 48 మంది అధ్యాపకులను రిజెక్టు చేయడాన్నీ ఔటా తీవ్రంగా ఖండించింది. బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలు, ఉత్తమ పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులకు సైతం ప్రమోషన్స్ ఇవ్వకుండా రిజెక్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చేలా యూనివర్సిటీ అధికారులు వ్యవహరిస్తున్నారనీ మండిపడ్డారు. ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఓయూ అధ్యాపకులకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఔటా అధ్యక్షులు ప్రొ మనోహర్, ప్రొ. వెంకటదాస్ సుజాత, రాంచందర్, గంగాధర్, ఆపర్ణ, మాధురీ తదితరులున్నారు.

# సారా వినోద్ యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సదర్ మేళా ఉత్సవాలు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



నాచారం రాఘవేంద్ర నగర్ లో వైభవంగా సదర్ మేళా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సదర్ ఉత్సవాలు సారా వినోద్ యాదవ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి పువ్వులతో అలంకరించి పూజలు చేసి. సదర్ ఉత్సవాల వేదిక వద్దకు తీసుకువచ్చారు. తర్వాత నాచారం రాఘవేంద్ర నగర్ లో సారా వినోద్ యాదవ్ కుటుంబ సభ్యులంద కలిసి యాదవులకు ఘన సన్మానం నిర్వహించారు. సార వినోద్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న సదర్ ఉత్సవాలు గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నమని ఈ ఉత్సవాలు జరుపుకోవడం వల్ల అందరికీ మంచి జరుగుతుంది అని ఆ దేవున్ని కోరుకుంటుమని వినోద్ యాదవ్ అన్నారు.అనంతరం దున్నపోతులతో విన్యాసాలు చేశారు. డబ్బు చప్పులతో డాన్స్ చేశారు. దున్నపోతులను రాఘవేంద్ర నగర్ లోని వీధిల్లో తిప్పుతూ సదర్ మేళా ఉత్సవాలను జరుపుకున్నారు.

# లంకాల దీపక్ రెడ్డిని గెలిపించండి..

## - నరేందర్ యాదవ్, వారి టీం..


ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



వచ్చేనెల( నవంబర్ 2025) 11 వ తారీకు జరిగే ఉప ఎన్నిక ల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఎం. ఎల్.ఎ.అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం ఎల్లారెడ్డిగూడ లో గడప గడపకు ప్రచారం నిర్వహించారు భారతీయ జనతా పార్టీ నాయకులు జనరల్ సెక్రెటరీ నరేందర్ యాదవ్, వారి టీం. ఈకార్యక్రమంలో వారి టీం సభ్యులు సీనియర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కైలాస్ నాథ్, శాంతి, శ్రీధర్, గాంధీ, హరి గౌడ్, ఉమేష్, భాస్కర్, పాల్గొన్నారు ఈ సందర్భంగా నరేందర్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు బి,ఆర్,ఎస్. కు అవకాశం ఇచ్చారని అయినా అభివృద్ధి శూన్యమని, ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు జూబ్లీహిల్స్ లో అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ బీజేపీ పార్టీ కరపత్రాలను గడప గడపకు పంచారు. వీరు ప్రచారం చేస్తున్నప్పుడు ప్రజల నుంచి స్పందన అపూర్వంగా వచ్చింది.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



నగరంలోని జెన్వీ కన్వెన్షన్ లో జరిగిన రోహన్, వైష్ణవి ల నిశ్చితార్థ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. కూకట్ పల్లీ వాస్తవ్యులు శిరసనగండ్ల రామారావు, లక్ష్మీ దంపతుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అభినందించి ఆశీర్వదించారు. ఆహ్వానాన్ని మన్నించి వేడుకలో పాల్గొన్నందుకు రామారావు రాజేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత

# పిడికిడి గోపాల్ చౌదరి పుట్టినరోజు వేడుకలు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గోపాల్ చౌదరిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడే నాయకులకు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫణి కుమార్, చలసాని నలిని కాంత్, రాజుముదిరాజ్,కిట్టు శ్రవణ్ కళ్యాణ్ కామినేని శ్రీనివాస్,ఆల్విన్ సునీల్ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణనగర్‌లో వి. నవీన్ యాదవ్‌తో ప్రచారంలో

# పాల్గొన్న శ్యాం బాబు యాదవ్, శాసనాల గాలయ్య


ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



యూసుఫ్ గూడా డివిజన్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) శ్రీకృష్ణనగర్‌లో ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి మంత్రి పొన్నం ప్రభాకర్, శివసేన రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి. నవీన్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కృష్ణానగర్‌లోని కిరాణం షాపులు, ఇస్త్రీ షాపులు, టైలర్ షాపుల యజమానుల ప్రతి గడప గడపకు వెళ్లి నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పైన ఓటు వేసి, వేయించి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా నాయ కులు ప్రజ లను కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ,ఎల్. రామయ్య, శాసనాల గాలయ్య, శ్యాంబాబు యాదవ్‌తో పాటు వెంకట్ రెడ్డి, కొండపల్లి రమేష్, మన్మోహన్, తిరుపతి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకు రాళ్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు


ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు బక్క శంకర్ రెడ్డి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కొంపల్లిలోని ఎమ్.ఎస్.ఆర్ కన్వెన్షన్ హోల్ జరిగిన రోహిత్,ఆకాంక్షల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.

# బరిలో 58 మంది అభ్యర్థులు..: రిటర్నింగ్ అధికారి సాయిరాం

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



నవంబర్ 11 జరిగే ఉపఎన్నికలో అభ్యర్థుల నుండి మొత్తం 211 నామినేషన్లు దాఖలు కాగా అర్హత సాధించిన వారు 81 కాగా వివిధ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు 23 మంది వారి ఇష్టపకారం ఉపసంహరించుకోగా 58 మంది బరిలో ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు సాయి రాం మాట్లాడుతూ 2009(13 మంది), 2014(21 మంది), 2018(18 మంది), 2023(19 మంది) పోటీ చేసారు అని తెలిపి ఇంతమంది ఫోటో చేయడం జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలో మొదటిసారి అని తెలిపారు.

## ప్రచార రథాలను ప్రారంభించిన

# ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి


ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :




జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రధాన భాగమైన ప్రచార రథాలకు (జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్ల ప్రచార రథాలు) జి.టీ.ఎస్. అమ్మవారి ఆలయం ముందు వేద పండితులతో పూజలు చేయించి, దిష్టి తీసి, ముఖ్య నాయకులతో కలిసి శుభదినం అయిన శుక్రవారం నాడు ప్రచార రథాలను ప్రారంభించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఈ కార్యక్రమంలో వివిధ హోదాల నాయకులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకు రాళ్లు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో పలు శుభకార్యాలలో పాల్గొన్న వడ్డేపల్లి...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కూకట్ పల్లీ నైనా కన్వెన్షన్, ఎన్. కే.ఎన్.ఆర్ గార్డెన్స్‌లో జరిగిన నీలకంటి సప్పిడి వారి వివాహ వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. మిత్రులు అంబదాస్ , సప్పిడి విశ్వనాథ్ ఆహ్వానం మేరకు వివాహ వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను అభినందించి ఆశీర్వదించారు.

## మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్‌తో ప్రచారంలో

# పాల్గొన్న అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :





శ్రీనగర్ కాలనీ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం)లో ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ కి మద్దతుగా వారితో కలిసి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ లు శ్రీనగర్ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడలో ఇంటింటి ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పు ఖాన్ ఆధ్వర్యంలో జరిగింది. బిఆర్ఎస్ పార్టీలో నూతనంగా చేరిన ప్రదీప్ చౌదరి సలహాలతో పాదయాత్ర విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మిట్టు, బల్వీర్,,శ్రీనాధ రావు, సురేందర్,నర్సింగ్ గౌడ్,మల్లేష్ యాదవ్, వై. సుదర్శన్ (సీనియర్ నాయకులు)తో పాటు కవిత(అమీర్ పేట్ సోనాబాయ్ ఆలయ మాజీ అధ్యక్షురాలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు), వై.లక్ష్మి(డివిజన్ సీనియర్ మహిళ నాయకురాలు, ఏరియా సభ సభ్యురాలు), వాణి, శిరీష రేణుక, రమా, సూర్యకుమారి, తో పాటు స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ దివాంగత మాగంటి గోపీనాథ్ చేసిన సేవలను, చేసిన అభివృద్ధి, మీరు గుర్తుంచుకొని,అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను ఆశీర్వదించి, కారు గుర్తుకు ఓటేసి,అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రోడ్డు భద్రత - అందరి బాధ్యత..

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ట్రాఫిక్-II డీసీపీ సుంకరి శ్రీనివాస్ అన్నారు. బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో హను మాన్‌టెక్‌డి ప్రగతి మహావిద్యాలయం డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ కమిషనర్ వి.సి. సజ్జనార్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ“హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం తప్పనిసరి. మద్యం సేవించి వాహనం నడపరాదు. ట్రాఫిక్ సిగ్నల్స్, వేగ పరిమితులను కచ్చితంగా పాటించాలి. మొబైల్ ఫోన్ వాడకం డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలకు కారణమవుతుంది. జీవితం చాలా విలువైనది, రోడ్డు నియమాలను పాటించడం ద్వారా మన ప్రయాణం సురక్షితంగా ఉంటుంది” అని సూచించారు. ట్రాఫిక్ అడ్మిన్ ఏసీపీ జి.లక్ష్మణ్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను అందరూ తప్పనిసరిగా పాటించాలని, యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈస్ట్ జోన్ ఏసీపీ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులే సమాజ భవిష్యత్తు అని, వారు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పారు. బేగంపేట్ టిటిఐ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ప్రగతి మహావిద్యాలయ డైరెక్టర్ వై.కృష్ణమోహన్ నాయుడు, ప్రొఫెసర్ డాక్టర్ ఏ.మాధవి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శోభారాణి, ఎన్సీసీ ఆఫీసర్ టి.పీ.సింగ్, హెచ్‌డీ అమిత్‌సింగ్, సిబ్బంది సాయి కుమార్, కృష్ణతో పాటు సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి పండుగలో సైన్స్ ఉంటుంది

## - కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఏ ఎం న్యూస్ ఓయూ:




వరల్డ్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్టూడెంట్స్ అండ్ యూత్(వోసి) ఆధ్వర్యంలో శుక్రవారం ఓయూలోని ఈసీఈ ఆడిటోరియంలో దీపావళీ మిలన్ పేరుతో నిర్వహించిన వేడుకల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ హిందూ పండుగల వెనుక ప్రకృతితో పాటు సైన్స్ ఉంటుందనీ అన్నారు. భారతీయుల పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాలను విదేశీ విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా దీవాళీ మిలన్ వేడులకను నిర్వహిస్తున్న వారిని అభినందించారు. “క్రాకర్స్ కాలుస్తున్న విద్యార్థులతో కిషన్‌రెడ్డి కలిసి కొంత సేపు దీపావళీ పండుగను ఆనందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, నగరంలోని వివిధ విద్యా సంస్థల్లో చదువుతున్న విదేశీ విద్యార్థులు పాల్గొన్నారు.



